# AIIMS Director inaugurating the Prosthetic and Orthotic Workshop



ప్రోస్థటిక్, ఆర్థోటిక్ వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ అహంతేమ్ సాంటా సింగ్

## ఎయిమ్స్‌లో కార్యశాల

**బీబీనగర్, న్యూస్‌టుడే:** బీబీనగర్ ఎయిమ్స్‌లో ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రోస్థటిక్, ఆర్థోటిక్ వర్క్‌షాప్ శనివారం నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతేమ్ సాంటా సింగ్ ప్రారంభించారు. పీఎంఆర్ విభాగాధిపతి డాక్టర్ సందీప్ ధోలే మాట్లాడుతూ.. వర్క్‌షాప్‌తో ఆధునిక ప్రోస్థటిక్, ఆర్థోటిక్ సేవలను రోగులకు అందించడంతో పాటు పీజీ విద్యార్థులకు శిక్షణ, పరిశోధన కేంద్రంగా ఉపయోగపడుతుందన్నారు. అవయవాలు కోల్పోయిన వారు, వికలాంగులు, న్యూరోమస్క్యులర్ సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.